క్లుప్తంగా

సీపీఎం బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎటపాక: సీపీఎం వచ్చే నెల 4,5 తేదీల్లో చేపట్టనున్న బస్సు యాత్ర పోస్టర్‌ను నాయకులు కిరణ్ తదితరులు ఎర్రబోరు గ్రామంలో బుధవారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ యాత్రలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొంటారని, ప్రజా సమస్యలను గుర్తించేందుకు ఈ కార్యక్రమం చేపట్టనున్నట్టు తెలిపారు. నేతలు నాగేశ్వరరావు, అజయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రేపు అన్నసమారాధన

అడ్డతీగల : కనక దుర్గమ్మ ఆలయంలో దసరా వేడుకల సందర్భంగా శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మహ అన్న సమారాధన నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు.

వెదురు కార్మికుల రేట్లు పెంచాలి

చింతూరు: వెదురు పనులకు సంబంధించి కార్మికులకు కూలిరేట్లు పెంచాలని అఖిలభారత రైతు కూలీసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా దూలయ్య కోరారు. చింతూరులో ఆయన బుధవారం మాట్లాడుతూ అటవీ ఉత్పత్తుల సేకరణలో భాగంగా వెదురు నరికివేత పనుల్లో పనిచేసే కార్మికులకు రూ.600 చెల్లించాలని, ప్రతివారం తప్పనిసరిగా కూలీ సక్రమంగా అందజేయాలని ఆయన కోరారు.

సమస్యలపై పీవోకు వినతి



పీవో చైతన్యకు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

చింతూరు: ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఐటీడీఏ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఎక్స్‌గ్రేషియా జీవో అమలు చేయాలని, ఖాళీగా వున్న వర్కర్ పోస్టులు భర్తీ చేయాలని వారు కోరారు. అనంతరం ఐటీడీఏ పీవో కావూరి చైతన్యకు వారు వినతిపత్రం అందజేశారు. వెంకట్, శ్రీనివాసరావు, సురేష్, లక్ష్మణ్, సుబ్బారావు, చంద్రమ్మ, రాజమణి, సీతమ్మ పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం



వ్యాపించిన మంటలు

డుంబ్రిగుడ: రంగిలిసింగి పంచాయతీ కేంద్రంలో బుధవారం ఓ గిరిజనుడు ఇంట్లో గ్యాస్ లీక్ అయి మంటలు చెలరేగాయి. దీంతో కుటుంబీకులు భయభ్రాంతులకు గురై బయటకు పరుగులు తీశారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను అదుపు చేశారు. త్రుటిలో పెద్ద ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు శేషగిరిరావును సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

సాక్షి,పాడేరు: పాడేరులోని మోదకొండమ్మతల్లిని వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు కలగర్ల శేషగిరిరావు బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలన్నారు. ఆధ్యాత్మికతో మానసికి ప్రశాంతత కలుగుతుందన్నారు. అనంతరం శేషగిరిరావును ఆలయ కమిటీ, వాసవీ క్లబ్ పాడేరు శాఖ ప్రతినిధులు శ్రీనాధ్ శ్రీను, సత్యవరపు సోమరాజు,ఉప్పల వెంకటరత్నంలు ఘనంగా సన్మానించారు.మోదమ్మ ఫోటో, ప్రసాదాలను అందజేశారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యలింగం



అడ్డతీగలలో మాట్లాడుతున్న ఎంపీడీవో రంగారావు



కొయ్యూరులో పౌష్టికాహారం స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ రమేష్, అధికారులు

హుకుంపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం అన్నారు. మండలంలోని పట్టంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని, వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. రోగులకు ఆరోగ్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. గ్రామాల్లో చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీవో వెంకటరావు, వైద్యాధికారులు అనుషా, గాయత్రి, శివమణి, ఈవోపీఆర్డీ అశోక్, సీడీపీవో బాలచంద్రమణి దేవి, సర్పంచ్ కించేయి కృష్ణా, వైస్ సర్పంచ్ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: అడ్డతీగలలోని గ్రామ సచివాలయం -2 లో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 319 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వివిధ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పది మందిని మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి వ్యక్తి ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీటీసీ సభ్యురాలు వడ్లమూరి రత్నం ,ఉప సర్పంచ్ శ్రీనివాసరావు, వైద్యులు భాస్కర్, రచన, లలిత ప్రియ ,నవీన్ కుమార్, స్పందన, రాజు తదితరులు పాల్గొని వైద్య సేవలు అందజేశారు.

కొయ్యూరు: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అందరికి వైద్య సేవలు అందుతున్నాయని ఎంపీపీ బడుగు రమేష్ అన్నారు. నడింపాలెంలో బుధవారం నిర్వహించిన వైద్య శిబిరానికి ఆయన హాజరయ్యారు.ఆయన రోగులతో మాట్లాడుతూ ప్రతీ పేదవాడు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ . ధ్యేయమన్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహారం స్టాల్‌ను పరిశీలించారు. తహసీల్దార్ తిరుమలరావు, సర్పంచ్‌లు బాలకృష్ణ, కుమారి, కిముడు సత్యనారాయణ, రాజకుమారి, ఎంపీటీసీ సభ్యులు లోకుల సోమాగాంధీ, సడ్డా మల్లేశ్వరి, పార్టీ జిల్లా కార్యదర్శి గాడి సత్యనారాయణ, మహిళా విభాగ నాయకురాలు సావిత్రి, సచివాలయ కన్వీనర్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గడప గడపలో సంక్షేమం



గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

అడ్డతీగల : ప్రతీ గడపలోనూ సంక్షేమాన్ని అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని గొరీపేట సచివాలయం పరిధిలో లంగుపర్తి, కనపర్తి గ్రామాల్లో బుధవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో 80 గడపలను ఎమ్మెల్యే ధనలక్ష్మి సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరు, యోగ క్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. శివారు ప్రాంతాల్లోనూ మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నేరుగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తున్నామన్నారు. జగనన్న పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. నాడు–నేడు ద్వారా విద్యాలయాలు, పీహెచ్‌సీల రూపురేఖలు మారిపోయాయన్నారు. రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇచ్చి మరలా జగనన్నను ముఖ్యమంత్రిగా గెలుపించుకోవాలని కోరారు. ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, జేఏఎస్ కన్వీనర్ నక్క మోహన్, వైస్ ఎంపీపీ కరణం వీర వెంకట సత్యనారాయణ, దొరమామిడి సర్పంచ్ చెదల సీతారామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

నేడు రావణాపల్లిలో 'జగనన్నకు చెబుదాం'

కొయ్యూరు: పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి గురువారం రావణాపల్లిలో నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొంటున్నట్టు పాడేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాలు బుధవారం ఒక ప్రకటనలో. పార్టీ నేతలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ట



లోతావారివీధిలో ప్రతిష్టించిన బాలదుర్గాంబిక అమ్మవారి విగ్రహం

రాజవొమ్మంగి: మండలంలోని లోతావారివీధిలో బుధవారం బాలదుర్గాంబిక విగ్రహ ప్రతిష్ట శాస్త్రోక్తంగా జరిగింది. గ్రామస్తులంతా కలసి ఇక్కడ అమ్మవారి ఆలయాన్ని ఏర్పాటు చేసుకొన్నారు. పురోహితులు లక్ష్మీ నరసింహమూర్తి పూజలు, హోమం జరిపించి విగ్రహప్రతిష్ట చేశారు. స్థానికులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైభవంగా దుర్గమ్మ ఊరేగింపు



పాడేరులో కనకదుర్గమ్మతల్లి విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం



కింద్ర గ్రామంలో బోనాల ఊరేగింపులో భక్తులు



పాడేరులో భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డిస్తున్న ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి





గంగవరం, ముంచంగిపుట్టులలో అమ్మవారి ఊరేగింపులో భక్తులు



పాడేరులో అమ్మవారి విగ్రహం ఊరేగింపు



కొయ్యూరులో అమ్మవారి విగ్రహం ఊరేగింపులో భక్తులు



రాజవొమ్మంగిలో..

సాక్షి,పాడేరు: విజయదశమి పండగతో దసరా ఉత్సవాలు బుధవారంతో పాడేరు ప్రాంతంలో ఘనంగా ముగిసాయి.పాడేరు మెయిన్‌రోడ్డులోని ఆస్పత్రి సెంటర్‌లో ఈఏడాది కూడా దసరా ఉత్సవాలను అధ్యక్షుడు శివరాత్రి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కమిటీ ప్రతినిధులు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ అన్నసమారాధనను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ప్రారంభించి, భక్తులకు ప్రసాదాన్ని వడ్డించారు. మోదకొండమ్మతల్లి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలంనాయుడు తదితరులు పర్యవేక్షించారు. పాడేరు మెయిన్‌రోడ్డులోని ఆస్పత్రి సెంటర్‌లో గత ఐదురోజులుగా పూజలందుకుంటున్న కనకదుర్గమ్మతల్లి ఉత్సవ విగ్రహంతో పాటు, కిండంగి, కొత్తపాడేరులోని కనకదుర్గమ్మతల్లి ఉత్సవ విగ్రహం ఉరేగింపు ఘనంగా నిర్వహించారు. థింసా నృత్యాలతో సందడి చేశారు. శక్తివేషాలు అకట్టుకున్నాయి. స్థానిక గెడ్డలలో నిమజ్జనం చేశారు.

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి, మండలంలోని దూసరపాము గ్రామాల్లో బుధవారం దుర్గమ్మ అమ్మవారి ఊరేగింపు వైభవంగా జరిగింది. మేళతాళాల మధ్య, బాణాసంచా వెలుగుల్లో అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకొని వెళ్ళి వట్టిగెడ్డ వాగులో నిమజ్జనం చేశారు. దూసరపాములో సందడి నెలకొంది. కోలాట నృత్యాలు ఆకట్టుకొన్నాయి. వందలాదిగా మహిళలు బోనాలు తలపై పెట్టుకొని ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. కింద్ర గ్రామంలో జరిగిన బోనాల ఊరేగింపులో భక్తులతో కలిసి ఎంపీపీ గోము వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో మోటార్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ విగ్రహ ఊరేగింపు బుధవారం వైభవంగా జరిగింది.గత ఐదు రోజలుగా దూర్గమ్మకు ప్రత్యేక పూజాలు నిర్వహించిన మోటర్ యూనియన్ ప్రతినిధులు ముంచంగిపుట్టులో పుర వీధుల్లో ఊరేగించారు. అమ్మవారి విగ్రహ ఊరేగింపు డీజే సౌండ్స్‌తో థింసా నృత్యాలతో సాగింది. అనంతరం సుజనకోట మత్స్యగెడ్డలో నిమజ్జనం చేశారు.

గంగవరం : స్థానిక రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. అమ్మవారిని బుధవారం ఊరేగించారు. ప్రసాదాలు పంపిణీ చేశారు. జడేరు వాగులో అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కొయ్యూరు: జోరువానలో దుర్గమ్మ విగ్రహం ఊరేగింపు సాగింది. కొయ్యూరు కొండపై వెలసిన దుర్గమ్మ తల్లి ప్రతిమను జోరువానలో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు ప్రసాద్, చిరంజీవి,చిన్న , సర్పంచ్ మాకాడ బాలరాజు, ఉబ్బల రాజేష్, నాగేశ్వరరావు తదితరులు పర్యవేక్షించారు. రేవళ్లలోను ఊరేగింపు నిర్వహించారు.

శీతాకాలం.. అప్రమత్తతే ప్రధానం



ముంచంగిపుట్టులో కురుస్తున్న మంచులో రాకపోకలు సాగిస్తున్న గిరిజనులు

- మన్యంలో దట్టంగా కురుస్తున్న మంచు
- పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- పెరుగుతున్న అనారోగ్య సమస్యలు
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు

ముంచంగిపుట్టు: రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతూ వస్తోంది. శీతల గాలులకు తోడు తెల్లవారుజామున, రాత్రి వేళల్లో మంచు విపరీతంగా కురుస్తుండడంతో ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోతున్నాయి.శీతాకాలంలో అప్రమత్తంగా లేకుంటే సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సీజనల్ వ్యాధులతో ప్రజలు అత్యంత జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ముఖ్యంగా ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తులు మరింత జాగ్రత్తగా ఉండాలని,రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవాళ్లు మంచులో తిరగొద్దని సూచిస్తున్నారు. ఈ సందర్భంగా చలికాలంలో తీసుకోవాల్సి జాగ్రత్తలపై కిలగాడ పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్.రమేష్ ఇస్తున్న సూచనలివీ...

తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

- నెలల బిడ్డలు తల్లి పొత్తిళ్లలో ఎక్కువ సమయం ఉండేలా చూసుకోవాలి.
- ఏడాది లోపు పిల్లలకు చలిగాలి తగలకుండా వెచ్చగా ఉండేలా చూసుకోవాలి. చలితో ఫిట్స్ వచ్చే ప్రమాదముంది.
- ప్రయాణాల్లో చిన్నపిల్లల శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచాలి.
- అస్తమా రోగులు ఆయాసం రాకుండా ముందే మందులు వేసుకోవాలి. బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు మాస్కులు ధరించాలి. చలిలో తిరగడం, చల్లటి నీరు తాగడం చేయకూడదు.
- ఉదయం వాకింగ్ వెళ్లేవారు మఫ్లర్, స్వెట్టర్‌తో పాటు షూ వేసుకోవాలి. చేతులకు గ్లౌజ్‌లు ధరించాలి.
- వ్యాయామం చేయడం వల్ల శరీరంలో ఉష్ణోగ్రత పెరుగుతుంది. చెమట బయటకు వచ్చి చర్మం పొడిబారకుండా ఉంటుంది.
- విటమిన్–సి లభించే జామ, ఉసిరి, నిమ్మ, ద్రాక్ష, క్యాబేజి, క్యాప్సికం, టమాటా వంటివి తీసుకోవడంతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.
- ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలి. మధుమేహం ఉన్నవారు పాదాలు పగలకుండా బూట్లు వేసుకోవాలి. గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులు విధిగా మందులు వాడాలి.

జాగ్రత్తగా ఉండాలి



శీతాకాలంలో ఆరోగ్య రక్షణలో జాగ్రత్తగా ఉండాలి. వాతావరణ మార్పులతో వైరల్ జ్వరాలు, గొంతు ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆస్తమా, శ్వాసకోస వ్యాధులతో బాధపడుతున్న వారు మరింత అప్రమత్తంగా ఉండాలి. పిల్లలు నిద్రించే గదిలో తగినంత వేడి ఉండేలా చూసుకోవాలి. ఐదేళ్లలోపు పిల్లలకు స్వెట్టర్లు, ఉన్ని దుస్తులు వేయాలి. అనారోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి.
– ఎస్.రమేష్, వైద్యాధికారి, కిలగాడ పీహెచ్‌సీ, ముంచంగిపుట్టు మండలం.

బీమా చెక్కులు అందజేత



మృతుల కుటుంబ సభ్యులకు బీమా చెక్కులు అందజేస్తున్న ఏపీజీవీబీ మేనేజర్ శోభ

కూనవరం: ఖాతాదారులు బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీవీబీ కూనవరం బ్రాంచ్ మేనేజర్ శోభ అన్నారు. మండలంలోని పోలిపాక గ్రామానికి చెందిన పుట్టి సారయ్య, పోచవరం గ్రామానికి చెందిన పల్లంటి సుందరమ్మ, పంద్రాజుపల్లి గ్రామానికి చెందిన సోడె రమణ, టేకులబోరు గ్రామానికి చెందిన తుర్రం జోగయ్యలు ఇటీవల వివిధ అనారోగ్య కారణాలతో మరణించారు. వారు ఏపీజీవీబీలో ఖాతాదారులు కావడం, ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా సౌకర్యం కలిగి ఉండడంతో ఆయా బాధిత ఒక్కో కుటుంబానికి రూ. 2 లక్షల చొప్పున బీమా నగదు మంజూరైంది. ఆయా చెక్కులను మేనేజర్ శోభ బుధవారం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏపీజీవీబీ ఖాతాదారులలో చాలా మందికి బీమా సౌకర్యం లేదన్నారు. కేవలం రూ. 436 చెల్లించి బీమా సౌకర్యం పొందితే, కష్టకాలంలో ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. ఐరిక్స్ జిల్లా మేనేజర్ కేసుపాక రవికుమార్, క్యాషియర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం



పనులను ప్రారంభిస్తున్న తహసీల్దార్ అప్పలస్వామి, మాజీ ఎంపీపీ వెంకటగంగరాజు

జి.మాడుగుల: స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో అగ్రికల్చర్ అండ్ ప్రొడ్యూసర్స్ మ్యూచువల్ ఎయిడెడ్ కో–ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ శాఖల సంయుక్తంగా నిర్మించనున్న రైతు ఉత్పత్తిదారుల సంస్థ కలెక్షన్ సెంటర్ భవనం పనులను తహసీల్దార్ కె.అప్పలస్వామి, వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ, మాజీ ఎంపీపీ మత్స్యరాస వెంకటగంగరాజు బుధవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుమారు రూ.15లక్షలు నిధులతో పనులు చేపడుతున్నారు. ఎఫ్‌పీవో కలెక్షన్ సెంటర్లో రైతులు వ్యవసాయంతో పండించే పంటలను నిల్వ చేసుకొని ధరలు పెరిగినప్పుడు విక్రయించుకోవటానికి వీలుగా ఉంటుందని పలువురు చెబుతున్నారు. ఎంపీటీసీ సభ్యులు మత్స్యరాస విజయకుమారి, గబ్బాడి సన్యాసిదొర, చిన్నారావు, సర్పంచ్‌లు కిముడు రాంబాబు, ఐసరం హనుమంతరావు, సచివాలయ కన్వీనర్ సూర్యప్రకాష్‌నాయుడు, ఏఎంసీ డైరెక్టర్ బాబూరావు, ఐకెపీ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన



కానివాడలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు, నేతలు

వై.రామవరం: మండలంలోని పలు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణ పనులకు ప్రజాప్రతినిధులు, నేతలు బుధవారం శంకుస్థాపనలు చేశారు. ఇందులో భాగంగా బంద నుంచి కానివాడకు రూ.4.5 కోట్లు, దుంపవలస నుంచి పూలోవ గ్రామానికి రూ.2 .4 కోట్ల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్లకు ఎంపీపీ కడబాల ఆనందరావు అధ్యక్షతన జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ ముర్ల జోగిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వీరమల్ల సుబ్బలక్ష్మి, సాదాల లక్ష్మి, సర్పంచ్‌లు పి.బాలురెడ్డి, శిల్పారాణి, రేవతి, ఎం.నూకరాజు, పి.రాజేశ్వరి, తదితరులు భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ఎగువ ప్రాంతానికి ప్రభుత్వం మరిన్ని రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందని, త్వరలో వాటికి కూడా శంకుస్థాపన చేస్తామన్నారు. నాయకులు జి.త్రిమూర్తులు, కె.కనకరాజు, బి.నూకరాజు, పి.తమ్మిరెడ్డి, భారతిబాబు, ఎం.నారాయణరావు, కె.విజయకుమార్ పాల్గొన్నారు.

రహదారులు జలమయం

కొయ్యూరు: మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పొలాల్లో నీరు చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఎండిపోతున్న పంటలకు కురిసిన వర్షం ప్రాణం పోసిందన్నారు. ప్రస్తుతం వాతావరణం అనుకూలించడంతో పంటలు పండుతాయంటున్నారు. లోతట్టు ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి